
క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

హైదర్‌నగర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్, ఇంద్రాహిల్స్ కాలనీలో స్నేహ మోడల్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు బుధవారం నిర్వహించారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేశారు. డివిజన్‌లోని క్రైస్తవులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దొడ్ల రామకృష్ణగౌడ్, సమ్మిరెడ్డి, శివరాజ్‌గౌడ్ భాస్కర్‌రెడ్డి, మురళీమోహన్, పోశెట్టిగౌడ్, స్నేహ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మమతరాజ్, కరస్పాండెంట్ ఎం.రాజు, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చర్చ్‌లో..

ఆల్విన్‌కాలనీ డివిజన్ భూదేవిహిల్స్‌లోని షాలేం ఎవాంజెలికల్ చర్చ్‌లో పాస్టర్ శ్యామ్ జాషువా మందిర ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుడు దొడ్ల రామకృష్ణగౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లో పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రాకేష్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు 11 కేవీ హ్యుందాయ్ ఓహెచ్ ఫీడర్ పరిధిలో కైతలాపూర్ ఫ్లైఓవర్ పరిసరాలు, ఎస్‌బీఐ కాలనీ, ఆర్.ఆర్.ఆర్. బార్ అండ్ రెస్టారెంట్, చందానాయక్ తండాలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

'ఎమ్మెల్యేపై బురద చల్లడం తగదు'

హైదర్‌నగర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై బురద చల్లడం కవితకు తగదని బీఆర్‌ఎస్ నాయకుడు నాయినేని అభిలాష్‌రావు అన్నారు. కృష్ణారావు కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, 24 గంటలు ప్రజలకు అందుబాటులోఉంటారని అన్నారు. ఎమ్మెల్యే అవినీతి పరుడని కవిత అన్న మాటలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పర్వతారోహణ శిక్షణ పూర్తిచేసిన హర్షవర్ధన్

హైదర్‌నగర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వివేకానంద డిగ్రీ కళాశాలకు చెందిన హర్షవర్ధన్ గతనెల 2వ తేదీ నుంచి డిసెంబరు 5 వరకు నిర్వహించిన బీఎంసీ(బేసిక్ మౌంటెనీరింగ్ కోర్సు)శిక్షణను విజయవంతంగా పూర్తి చేశాడు. శిక్షణ శిబిరాన్ని సిక్కింలోని ఇండియన్ హిమాలయన్ సెంటర్ ఫర్ అడ్వెంచర్, సీఓ టూరిజంలో నిర్వహించారు. కోర్సులో భాగంగా హర్షవర్ధన్ పర్వతారోహణలో అవసరమైన మెలకువలను నేర్చుకున్నాడు. ట్రెకింగ్, జుమరింగ్, రాపెల్లింగ్, డిసెండింగ్, స్నోవాక్, ఐస్‌ఆక్స్ వినియోగం, ఐస్‌వాల్ వాక్, రోప్ ఫిక్సింగ్ వంటి వాటిలో ప్రత్యేక శిక్షణ పొందాడు. అత్యంత కీలకమైన ఎవరెస్ట్ టెక్నిక్యూస్ నేర్చుకున్నాడు. శిక్షణ సమయంలోనే 5,200 మీటర్లు ఎత్తును విజయవంతంగా అధిరోహించాడు.


ఎవరెస్ట్ శిఖరంపై హర్షవర్ధన్

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 25, వంకాయ 23, బెండకాయ 55, పచ్చిమిర్చి 40, బజ్జీమిర్చి 45, కాకరకాయ 35, బీరకాయ 40, క్యాబేజీ 19, బీన్స్ 50, క్యారెట్ 40, గోబీపువ్వు 30, దొండకాయ 35, చిక్కుడు కాయ 35, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 25, క్యాప్సికం 45, ఆలుగడ్డ 25, కీర 14, దోసకాయ 20, సొరకాయ 20, పొట్లకాయ 20, కంద 30, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 12-16, మునగ కాయలు 10-15, పచ్చిబఠాణి 60, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 200, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 100, పర్వల్ రూ.65, పల్లీకాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు గురువారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.


భగత్‌సింగ్‌నగర్ ఎన్నికల్లో విజయం సాధించిన డైరెక్టర్లు

భగత్‌సింగ్‌నగర్ సొసైటీ ఎన్నికల్లో

లెగసి అండ్ ప్రోగ్రెసివ్ ప్యానల్ విజయం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఐడీపీఎల్ వర్కర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ (భగత్‌సింగ్‌నగర్) ఎన్నికల్లో భగత్‌సింగ్ లెగసి అండ్ ప్రోగ్రెసివ్ ప్యానల్ అభ్యర్థులు విజయం సాధించారు. తొమ్మిది మంది డైరెక్టర్ పోస్టులకు అనుమాల నాగమణి, సీహెచ్ మీనా, బి.యాదగిరి ఏకగ్రీవం కాగా, బుధవారం ఆరు పోస్టులకు 12 మంది పోటీ పడ్డారు. టి.శ్రీనివాసరావు, ఎస్.వాసుకుమార్, జి.నిర్మల, బి.యల్లమందరావు, పి.లలితానంద లీనోవ, స్వతంత్ర అభ్యర్థి బీహెచ్ సత్యనారాయణరాజు ఎన్నికయ్యారు. ఐదేళ్ల పాటు భగత్‌సింగ్ ఫేజ్-1, ఫేజ్-2, బాచుపల్లిలోని వెంచర్-2 యజమానుల సంక్షేమం కోసం పనిచేస్తామని ఎన్నికైన డైరెక్టర్లు హామీ ఇచ్చారు.

వైకుంఠధామంలో వసతులు కల్పించండి

నిజాంపేట, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట సర్కిల్ పరిధిలోని ప్రగతినగర్‌లోని వైకుంఠధామంను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొందరు వ్యక్తులు అభివృద్ధి కమిటీ పేరుతో వైకుంఠధామంలో పనులు జరగకుండా చేస్తున్నారని, చికెన్ వేస్ట్ డంపింగ్ యార్డుగా మారుస్తున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైకుంఠధామాన్ని అభివృద్ధి చేసి నీటి సరఫరా, స్నానపు గదులు, బోరుమోటార్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధికి అడ్డుపడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ సాబేర్ అలీ, నాయకులు రంగరాయప్రసాద్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ల విభజనపై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాట్లు

కేపీహెచ్‌బీకాలనీ/కూకట్‌పల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో డివిజన్ల పునర్విభజనపై ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజల నుంచి విజ్ఞప్తులను తీసుకుంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో డివిజన్ల పునర్విభజన చేస్తూ కమిషనర్ ఆర్వీ కర్ణన్ మంగళవారం గెజిట్ విడుదల చేసిన విషయం తెలిసిందే. డివిజన్ల పేర్లు, సరిహద్దులు, ఇతరత్రా అభ్యంతరాలు ఉంటే మూసాపేట్‌లోని జంట సర్కిళ్ల పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాల్లో ఫిర్యాదులను స్వీకరిస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్లు బండి గంగాధర్, ఇస్లావత్ సేవ తెలిపారు. జంట సర్కిళ్ల పరిధిలో పాతవి-11, కొత్తవి-9 కలిపి వార్డుల సంఖ్య 20కి చేరింది.

జంట సర్కిళ్లలో గెజిట్ ప్రదర్శన

జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో గ్రేటర్ కమిషనర్ విడుదల చేసిన గెజిట్‌ను బుధవారం ఆయా సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు ప్రదర్శించారు. కూకట్‌పల్లి సర్కిల్‌లో హైదర్‌నగర్ నుంచి భాగ్యనగర్ కాలనీ, ఆల్విన్‌కాలనీ నుంచి శంషీగూడ, వివేకానందనగర్ నుంచి కమలాప్రసన్ననగర్, కూకట్‌పల్లి నుంచి ప్రశాంత్‌నగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి నుంచి హస్మత్‌పేట్ ఏర్పడగా.. బాలానగర్ ఎప్పటిలాగే ఉంది. మూసాపేట్ సర్కిల్‌లో కేపీహెచ్‌బీ నుంచి వసంతనగర్, బాలాజీనగర్ నుంచి కైతలాపూర్, అల్లాపూర్ నుంచి గాయత్రీనగర్, మూసాపేట్ నుంచి మోతీనగర్ ఏర్పాటు కాగా.. ఫతేనగర్ ఎప్పటిలాగానే ఉంది. గతంలో బేగంపేట డివిజన్ పరిధిలో సగభాగం కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోకి వచ్చేది. తాజాగా ప్రకాశ్ నగర్ కొత్త డివిజన్‌గా ఏర్పాటుచేశారు. 2016 నుంచి కార్పొరేటర్లుగా ఉన్న వారు ఇప్పుడు పాత పేరుతో ఉన్న డివిజన్ నుంచి పోటీ చేయాలా? కొత్త డివిజన్ నుంచి పోటీ చేయాలా అనేది తేల్చుకోలేకపోతున్నారు. కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క కార్పొరేటర్ కూడా లేరు. ఆ పార్టీ బరువు బాధ్యతలు నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్‌పై ఉన్నాయి. ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గెలుపు గుర్రాలను ఎంపిక చేస్తే తప్ప వ్యక్తిగతంగా తాను గెలుస్తాను అనే వారు ప్రస్తుతానికి కన్పించడం లేదన్నది వాస్తవం. గ్రూపు రాజకీయాలకు తావులేకుండా, కుల, మత, ప్రాంత బేధాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. క్యాడర్‌ను గ్రేటర్ ఎన్నికలకు సమాయత్తం చేయడానికి బండి రమేష్ కసరత్తు చేస్తున్నట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. బీఆర్‌ఎస్ సిట్టింగ్ కార్పొరేటర్లకు టికెట్ పక్కా. వారు ఏ డివిజన్ వదిలేస్తే అక్కడి నుంచి ద్వితీయ శ్రేణి నాయకులు పోటీకి సై అంటున్నారు. ఇన్నాళ్లు కార్పొరేటర్ వెంట తిరిగే వారు తాజాగా ఏర్పడిన కొత్త డివిజన్లకు కార్పొరేటర్‌గా అవకాశం ఇవ్వాలని అడుగుతున్నట్లు సమాచారం. రిజర్వేషన్ల ఖరారు తర్వాత స్పష్టత వస్తుందని, ఆ తర్వాత టికెట్ ప్రయత్నాలు చేస్తే బాగుంటుందని మరికొందరు భావిస్తున్నారు. మనసులో మాటను బయటకు చెప్పకున్నా ఆశావాహులు ఒక్కో డివిజన్ నుంచి అన్ని పార్టీల నుంచి అరడజను మందికి తగ్గకుండా ఉన్నట్లు తెలుస్తోంది.


గెజిట్‌ను ప్రదర్శిస్తున్న మూసాపేట్ సర్కిల్ డీసీ ఇస్లావత్ సేవ


కూకట్‌పల్లి సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల స్వీకరణ కేంద్రం

తొలిరోజు ఫిర్యాదులు నిల్

జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం పరిధిలో పాత ఐదు సర్కిల్స్‌తో పాటు కొత్తగా చేరిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, కొంపల్లి, దుండిగల్, బొల్లారం మున్సిపాలిటీలు ఉన్నాయి. జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్స్ కార్యాలయాల్లో బుధవారం ఒక్క ఫిర్యాదు కూడా అందలేదని సంబంధిత అధికారులు తెలిపారు. సరిహద్దులు అర్థం కాకపోవడం, మ్యాప్స్ విడుదల చేసి గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు, బస్తీల పేర్లు ఇస్తే అభ్యంతరాలు తెలపడానికి అవకాశం ఉంటుందనే చర్చ జరుగుతోంది.

రాజకీయ నాయకుల ఆశలు

కొత్తగా ఏర్పడిన ప్రశాంత్‌నగర్, హస్మత్‌పేట, కైత్లాపూర్, వసంతనగర్, మోతీనగర్, గాయత్రినగర్, ప్రకాశ్‌నగర్ డివిజన్‌లపై పార్టీల నాయకులు ఇప్పటి నుంచే లెక్కలు వేసుకుంటున్నారు. హద్దుల గురించి ఆరా తీస్తున్నారు. కార్పొరేటర్ రేసులో ఉన్న వారు ఆశలు పెట్టుకుంటున్నారు. దానికి తగ్గట్టుగా డివిజన్‌లు పెరగడంతో పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు ఇప్పటినుంచే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. రిజర్వేషన్లు ఖరారు అయిన తర్వాతే ఎన్నికల వేడి ఊపందుకునే అవకాశం ఉంటుందని మరి కొందరు నేతలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సూచించారు. బుధవారం గచ్చిబౌలి స్టేడియంలో శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మేనియా-2025 కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాధికారి వెంకటయ్య, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. పిల్లలకు చదువుతో పాటు ఆటలు చాలా కీలకమని, వారిలో దాగిన సృజనాత్మకతను బయటకు తీయడానికి దోహదపడతాయన్నారు. క్రీడలతో శారీరక శ్రమతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తుందని, తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి, స్పోర్ట్స్ మేనియా-2025 చీఫ్ అడ్వైజర్ డా. వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు పవన్‌కుమార్, సెక్రటరీ త్రిమూర్తులు, కోశాధికారి సలీం, కన్వీనర్ ఎస్ఎస్‌రావు, కోకన్వీనర్ నరేంద్రబాబు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్ తదితరులు

ఎస్‌బీఐ ఇంటర్ సర్కిల్ కబడ్డీ పోటీలు

యూసుఫ్‌గూడ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆలిండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటర్ సర్కిల్ కబడ్డీ టోర్నమెంట్ 2025-26 పోటీలు ఈ నెల 12 వరకు కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్నాయి. బుధవారం జరిగిన పోటీలలో బెంగళూరు, బాంబే తలపడ్డాయి. 15 పాయింట్‌లతో బెంగళూరు గెలిచింది. భువనేశ్వర్, గాంధీ నగర్ జట్ల మధ్య పోటీ జరగగా 2 పాయింట్‌లతో భువనేశ్వర్ గెలిచింది. అమరావతి, పాట్నా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 4 పాయింట్‌లతో అమరావతి విన్నర్‌గా నిలిచింది. లక్నో, మహారాష్ట్ర మధ్య పోటీ జరగగా లక్నో విజేతగా నిలిచింది. కలకత్తా, బాంబే మధ్య మ్యాచ్‌లో బాంబే గెలిచింది. చెన్నై, గాంధీనగర్ మధ్య పోటీ జరగగా 9 పాయింట్‌లతో చెన్నై గెలుపుబావుట ఎగరవేసింది. జైపూర్, పాట్నా మధ్య మ్యాచ్ జరగగా 18 పాయింట్‌లతో జైపూర్ విన్నర్‌గా నిలిచింది. 16 కబడ్డీ టీములు పోటీల్లో పాల్గొన్నాయి.


కబడ్డీ ఆడుతున్న ఆటగాళ్లు

31న 'సంగీత వినోదం'

బేగంపేట, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలను "వార్ ఆఫ్ డీజేస్" పేరిట నిర్వహిస్తున్నట్లు కంట్రీక్లబ్ సీఎండీ రాజీవ్‌రెడ్డి తెలిపారు. కంట్రీక్లబ్ హాస్పిటాలిటీ అండ్ హాలీడేస్ ఆధ్వర్యంలో ఆసియాలోనే అత్యంత భారీ స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం బేగంపేట కంట్రీ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోస్టర్‌ను రాజీవ్‌రెడ్డి, నటి, ఫోక్ డ్యాన్స్ ఐకాన్ సిమ్రాన్ అహుజా ఆవిష్కరించారు. ఈనెల 31న బేగంపేట రసూల్‌పుర పోలీస్ హాకీ గ్రౌండ్‌లో సంగీత వినోద కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రముఖ తారల ప్రదర్శనలు, డీజే సెట్స్‌తో పాటు టాలీవుడ్ తారల డ్యాన్స్ ప్రదర్శనలు ఉంటాయని రాజీవ్‌రెడ్డి తెలిపారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కంట్రీక్లబ్ సీఎండీ రాజీవ్‌రెడ్డి

రేపు జాబ్‌మేళా

నిజాంపేట, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట సర్కిల్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ సొసైటీలో ఈ నెల 12న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పనాధికారిని రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. మేళాలో కేరాఫ్ సంస్థ పదో తరగతి, ఇంటర్, డిగ్రీ పాసైన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి, 200 మందిని ఎంపిక చేసి ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకుంటుందన్నారు. నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేల జీతం ఉంటుందన్నారు.

ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని, అర్హత సర్టిఫికెట్లు తీసుకొని రావాలని అభ్యర్థులకు ఉపాధి కల్పనాధికారి సూచించారు.

మహిళా ఉద్యోగిని వేధిస్తున్న

ప్రొఫెసర్‌కు రిమాండ్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మహిళా ఉద్యోగిని లైంగికంగా వేధిస్తున్న ఓ ప్రొఫెసర్‌ను కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేశారు. జేఎన్‌టీయూలో పనిచేస్తున్న ప్రొఫెసర్ మహిళా ఉద్యోగిని లైంగికంగా వేధిస్తున్నాడు. అతడి వేధింపులు అధికం కావడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు ప్రారంభించి వేధింపులు నిజమని తేలడంతో మంగళవారం రాత్రి ప్రొఫెసర్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

స్టూడెంట్స్ వీసా పేరుతో మోసం

- ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

పంజాగుట్ట, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): స్టూడెంట్స్ వీసా పేరుతో డబ్బులు వసూలు చేసిన ఘటనలో ఇద్దరిని పోలీసులు కటకటాల వెనక్కి పంపారు. పాతబస్తీ మొఘల్‌పురాకు చెందిన సయ్యద్ షానవాజ్ స్టూడెంట్ వీసా కోసం అమీర్‌పేట్‌లో ఉన్న ఓ కన్సల్టెన్సీని సంప్రదించాడు. నిర్వాహకులు సమీన్ బేగం, సయ్యద్ సోహెల్ వీసా ప్రాసెసింగ్ కోసం అతడి నుంచి రూ. 7.50 లక్షలు తీసుకున్నారు.

రోజులు గడుస్తున్నా వీసా రాకపోవడంతో బాధితుడు పలు మార్లు వారిని సంప్రదించినా ఫలితం లేదు. విసిగిపోయిన అతను కొద్ది రోజుల క్రితం పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు ప్రారంభించి బుధవారం ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

'మెడికవర్'లో సోమాలియా వ్యక్తికి శస్త్ర చికిత్స

హైటెక్‌సిటీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సోమాలియాకు చెందిన ఓ వ్యక్తికి శస్త్ర చికిత్స విజయవంతం అయిందని మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డాక్టర్ కవిత వాసురెడ్డి తెలిపారు. బుధవారం హైటెక్‌సిటీలోని ఆస్పత్రిలో జరిగిన విలేరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సోమాలియా దేశస్థుడు తల నొప్పితో ఆస్పత్రిలో చేరాడని, ఎంఆర్‌ఐ స్కానింగ్ చేయగా మెదడులో ఆర్టిరియోవీనస్ మాల్ఫార్మేషన్ ఉన్నట్టు గుర్తించామన్నారు. న్యూరో సర్జన్స్ రేడియేషన్ అంకాలజీ వైద్యనిపుణుల బృందం శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిందని తెలిపారు.

కోర్టు ధిక్కరణ కేసులో

జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు నోటీసులు

హైదరాబాద్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఓ కోర్టు ధిక్కరణ కేసులో వివరణ ఇవ్వాలని పేర్కొంటూ జీహెచ్‌ఎంసీ ప్రస్తుత, గత కమిషనర్లు ఆర్వీ కర్ణన్, కె.ఇళంబర్తికి హైకోర్టు నోటీసులు జారీచేసింది. సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట్‌కు చెందిన వడ్డం శ్యాం అనే వ్యక్తి చేసుకున్న ఆర్టీఐ దరఖాస్తును పరిష్కరించాలని, నాలుగు వారాల్లో ప్రక్రియ పూర్తిచేయాలని హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. అయినా కమిషనర్లు దానిపై స్పందించక పోవడంతో పిటిషనర్ హైకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం.. తమ ఆదేశాలు పాటించనందుకు ఎందుకు శిక్షించరాదో వివరణ ఇవ్వాలని వారిద్దరికీ నోటీసులు జారీచేసింది. జనవరి 9వ తేదీ లోపు కౌంటర్ దాఖలు చేయాలని, విఫలమైతే అదేరోజు తమ ఎదుట ప్రత్యక్షంగా హాజరుకావాలని ఆదేశించింది.

'ఆర్పీఎఫ్ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి'

బౌద్ధనగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ(జెడ్‌ఆర్‌యుసీసీ) సభ్యుడు ఎన్‌వీఎల్ శేఖర్ అన్నారు. ఆర్‌పీఎఫ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో చిలకలగూడ కార్యాలయంలో బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. గత సంవత్సరం సాధించిన విజయాలను సంఘం జనరల్ సెక్రటరీ జీవీఎస్ రాయుడు వివరించారు. 8వ వేతన సంఘం సిఫార్సులపై జోనల్ సెక్రటరీ నారాయణ అవగాహన కల్పించారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు వరప్రసాద్‌రెడ్డి, జీవీఎస్ రాయుడు, తెలంగాణ పిషరీష్ డైరెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

శివారు విలీన మున్సిపల్ డివిజన్లు 58

హైదరాబాద్‌సిటీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కొత్తగా గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పరిధిలో నూతన డివిజన్ల విభజన ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ డివిజన్ల పునర్విభజన నోటిఫికేషన్‌ను జారీ చేశారు. మొత్తం 20 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్‌ల పరిధిలో ప్రాంతాలను 58 మునిసిపల్ డివిజన్‌లుగా నిర్ణయిస్తూ నోటిఫికేషన్ జారీచేశారు. ఆయా డివిజన్లకు సరిహద్దులను నిర్ణయించి పునర్విభజన ప్రక్రియను జీహెచ్‌ఎంసీ అధికారులు చేపట్టారు. దీనిపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించనున్నారు.

కార్పొరేషన్‌లు..7	డివిజన్లు.. 19	గతంలో వార్డులు 229
1. బండ్లగూడ జాగీర్	కిస్మత్‌పూర్, బండ్లగూడ జాగీర్, హైదర్‌షా కోట్,	22
2. బడంగ్‌పేట్	నాదర్‌గుల్, బడంగ్‌పేట, బాలాపూర్	46
3. పీర్జాదిగూడ	మేడిపల్లి, పీర్జాదిగూడ	26
4. బోడుప్పల్	బోడుప్పల్, చెంగిచర్ల	28
5. జవహర్‌నగర్	జవహర్‌నగర్, చంద్రపురి కాలనీ	28
6. నిజాంపేట	ప్రగతినగర్, బండారి లేఅవుట్, బాచుపల్లి, నిజాంపేట,	33
7. మీర్‌పేట	మీర్‌పేట, జిల్లెలగూడ, ప్రశాంతిహిల్స్	46
మునిసిపాలిటీలు(20),	మొత్తం డివిజన్లు(39)	
1. జల్‌పల్లి	జల్‌పల్లి, షాహీన్‌నగర్, పహడీషరీఫ్	28
2. శంషాబాద్	శంషాబాద్, కొత్వాల్‌గూడ	25
3. తుక్కుగూడ	తుక్కుగూడ, ఇమామ్‌గూడ	15
4. ఆదిభట్ల	ఆదిభట్ల, కొంగర కలాన్	15
5. తుర్కయంజాల్	తొర్రూరు, తుర్కయంజాల్	24
6. పెద్దఅంబర్‌పేట	పెద్ద అంబర్‌పేట, కుంట్లూరు	24
7. దమ్మాయిగూడ	దమ్మాయిగూడ, కీసర	18
8. నాగారం	నాగారం, చక్రిపురం	20
9. తూంకుంట	తూంకుంట	14
10. మేడ్చల్	మేడ్చల్, కిష్టాపూర్	23
11. ఘట్‌కేసర్	ఘట్‌కేసర్, ఏదులాబాద్	18
12. గుండ్లపోచంపల్లి	గుండ్లపోచంపల్లి	15
13. దుండిగల్	దుండిగల్, బౌరంపేట, బహదూర్‌పల్లి	27
14. కొంపల్లి	కొంపల్లి, దూలపల్లి	18
15. అమీన్‌పూర్	అమీన్‌పూర్, సుల్తాన్‌పూర్	24
16. తెల్లాపూర్	తెల్లాపూర్, ముత్తంగి	09
17. ఐడీఏ బొల్లారం	బొల్లారం	12
18. నార్సింగ్	నార్సింగ్, కోకాపేట, గండిపేట	18
19. మణికొండ	మణికొండ, నెక్నాంపూర్	20
20. పోచారం	పోచారం	18

అవయవదానంతో నలుగురి జీవితాల్లో వెలుగులు

నిమ్స్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి అవయవదానంతో నలుగురి ప్రాణాలు నిలబడ్డాయి. వివరాలిలా ఉన్నాయి.. నల్లగొండ జిల్లా కాటేపల్లి చాడ ఆత్మకూర్‌కు చెందిన పల్లపు ప్రశాంత్ (27) ఈనెల 5న ద్విచక్రవాహనంపై భువనగిరి వెళ్తున్నాడు. వాహనం స్కిడ్ అవడంతో డివైడర్‌ను ఢీకొట్టాడు.

ఈ ఘటనలో ప్రశాంత్ తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు స్థానిక ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న ప్రశాంత్ బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. అవయవదానంపై జీవన్‌దాన్ వైద్యులు అతడి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. కిడ్నీలు, లివర్, గుండెను సేకరించి వాటితో నలుగురి జీవితాల్లో కొత్త వెలుగులు నింపారు.


పల్లపు ప్రశాంత్(ఫైల్)

నిమ్స్ నర్సింగ్ ఉద్యోగుల నిరసన

నిమ్స్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిమ్స్ నర్సింగ్ ఉద్యోగులు బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు ఆందోళన నిర్వహించారు. 15 ఏళ్లుగా నర్సింగ్ సిబ్బంది నియామకం జరగలేదని యూనియన్ ప్రధాన కార్యదర్శి కృష్ణ అన్నారు. 1800 మంది నర్సింగ్ సిబ్బంది అవసరం ఉన్నా 1000 మందితోనే నెట్టుకు వస్తున్నామన్నారు. వారిలో 300 మంది పర్మినెంట్ ఉద్యోగులు, 700 మంది కాంట్రాక్ట్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న నర్సింగ్ ఉద్యోగులు



నోటీస్ బోర్డులో వివరాలు పెడుతున్న అధికారులు

వార్డుల విభజనపై 16 వరకు అభ్యంతరాల స్వీకరణ

చందానగర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): చందానగర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రిలిమినరీ నోటిఫికేషన్ నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ తెలిపారు. ప్రజల నుంచి సూచనలు, అభ్యంతరాల స్వీకరణకు ఈ నెల 16 తేదీ వరకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి రోజూ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశామని, ప్రజలు తమ అభ్యంతరాలను చెప్పొచ్చని తెలిపారు.



నియామకపత్రం అందుకుంటున్న సరోజారెడ్డి

డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా సరోజారెడ్డి

గచ్చిబౌలి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా సరోజారెడ్డిని నియమించారు. ఈ మేరకు బుధవారం నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణయాదవ్ ఆమెకు నియామకపత్రం అందజేశారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు మహిళల హక్కుల కోసం కృషిచేయాలని రవికుమార్‌యాదవ్ సూచించారు. ఈ సందర్భంగా సరోజారెడ్డి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేరీ, సుప్రజ, రెడ్డమ్మ, లావణ్య, పద్మజ, మంజు, నాగమణి, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.



సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న దొడ్ల రామకృష్ణగౌడ్

చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

హైదర్‌నగర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ భూదేవిహిల్స్‌లోని షాలేం ఎవాంజెలికల్ చర్చిలో పాస్టర్ శ్యామ్ జాషువా ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకుడు దొడ్ల రామకృష్ణగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం క్రైస్తవులతో కలిసి ప్రార్థనలు చేశారు.



భగత్‌సింగ్‌నగర్ ఎన్నికల్లో విజయం సాధించిన డైరెక్టర్లు

భగత్‌సింగ్‌నగర్ సొసైటీ ఎన్నికల్లో

లెగసీ అండ్ ప్రోగ్రెసివ్ ప్యానల్ విజయం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఐడీపీఎల్ వర్కర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ (భగత్‌సింగ్‌నగర్) ఎన్నికల్లో భగత్‌సింగ్ లెగసీ అండ్ ప్రోగ్రెసివ్ ప్యానల్ అభ్యర్థులు విజయం సాధించారు. తొమ్మిది మంది డైరెక్టర్ పోస్టులకు అనుమాల నాగమణి, సీహెచ్ మీనా, బి.యాదగిరి ఏకగ్రీవం కాగా, బుధవారం ఆరు పోస్టులకు 12 మంది పోటీ పడ్డారు. టి.శ్రీనివాసరావు, ఎస్.వాసుకుమార్, జి.నిర్మల, బి.యల్లమందరావు, పి.లలితానంద లీనోవ, స్వతంత్ర అభ్యర్థి బీహెచ్ సత్యనారాయణరాజు ఎన్నికయ్యారు. ఐదేళ్ల పాటు భగత్‌సింగ్ ఫేజ్-1, ఫేజ్-2, బాచుపల్లిలోని వెంచర్-2 యజమానుల సంక్షేమం కోసం పనిచేస్తామని ఎన్నికైన డైరెక్టర్లు హామీ ఇచ్చారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్ తదితరులు

గచ్చిబౌలి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సూచించారు. బుధవారం గచ్చిబౌలి స్టేడియంలో శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మేనియా-2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి వెంకటయ్య, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. పిల్లలకు చదువుతో పాటు ఆటలు చాలా కీలకమని, వారిలో దాగిన సృజనాత్మకతను బయటకు తెలికి తీయడానికి దోహదపడతాయన్నారు. క్రీడలతో శారీరక శ్రమతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తుందని, తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి, స్పోర్ట్స్ మేనియా-2025 చీఫ్ అడ్వైజర్ డా. వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు పవన్‌కుమార్, సెక్రటరీ త్రిమూర్తులు, కోశాధికారి సలీం, కన్వీనర్ ఎన్ఎస్‌రావు, కోకన్వీనర్ నరేంద్రబాబు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టి

- ఐటీ కారిడార్‌లో పర్యటన

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఐటీ కారిడార్‌లో తీవ్రంగా ఉన్న ట్రాఫిక్ సమస్యలపై ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు దృష్టి సారించారు. బుధవారం మాదాపూర్, రాయదుర్గం ప్రాంతాల్లో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులతో కలిసి జీహెచ్ఎంసీ, జలమండలి, టీజీఐఐసీ, టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. మాదాపూర్ జోన్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, ఏసీపీ కొంతం చంద్రశేఖర్ రెడ్డి ట్రాఫిక్ జామ్ అవుతున్న ప్రాంతాలను అధికారుల బృందానికి చూపించారు. రాయదుర్గం మెట్రో స్టేషన్ వద్ద ఉన్న లెమన్ ట్రీ నుంచి ట్రైడెంట్ హోటల్ వరకు, సైబర్ టవర్స్ నుంచి మెడికవర్ ఆస్పత్రి వరకు నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలను వారికి వివరించారు. ఈ మార్గాల్లో రోడ్డు విస్తరణ చేపట్టాలని సూచించారు.



ట్రాఫిక్ సమస్యలను ఉన్నతాధికారుల బృందానికి వివరిస్తున్న ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ తదితరులు

హెచ్ఎంటీ మెషీన్ టూల్స్‌ను పునరుద్ధరించాలని వినతి

జీడిమెట్ల, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): దేశంలోని హెచ్ఎంటీ మెషీన్ టూల్స్‌ను మూడు నెలల్లో పునరుద్ధరిస్తామని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామి హామీ ఇచ్చారని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హైదరాబాద్ హెచ్ఎంటీ మెషీన్ టూల్స్ అధ్యక్షుడు కూన శ్రీశైలంగౌడ్ తెలిపారు. భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి కుమారస్వామిని ఆయన కార్యాలయంలో లోక్‌సభ సభ్యులు మల్లు రవి, ఈటల రాజేందర్, హిబీ ఈడెన్, రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిస్టాస్, కూన శ్రీశైలంగౌడ్‌లు కలిసి వినతిపత్రం అందజేశారు. హెచ్ఎంటీ మెషిన్ టూల్స్ పునరుద్ధరణ, ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సెక్రటరీ కమ్రాన్ రిజ్వి, జాయింట్ సెక్రటరీ ప్రేమ్‌చంద్‌మౌర్య, డైరెక్టర్ నరేష్‌కుమార్, హైదరాబాద్ హెచ్ఎంటీ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.శ్రీశైలం, శ్రీనివాస్‌నాయక్, శ్రీహరి పాల్గొన్నారు.



కేంద్రమంత్రికుమారస్వామికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

స్టూడెంట్స్ వీసా పేరుతో మోసం

- ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

పంజాగుట్ట, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): స్టూడెంట్స్ వీసా పేరుతో డబ్బులు వసూలు చేసిన ఘటనలో పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. పాతబస్తీ మొఘల్‌పురాకు చెందిన సయ్యద్ షానవాజ్ స్టూడెంట్ వీసా కోసం అమీర్‌పేట్‌లో ఉన్న ఓ కన్సల్టెన్సీని సంప్రదించాడు. నిర్వాహకులు సమ్రీన్ బేగం, సయ్యద్ సోహెల్ వీసా ప్రాసెసింగ్ కోసం అతడి నుంచి 7.50 లక్షల రూపాయలు తీసుకున్నారు. రోజులు గడుస్తున్నా వీసా రాకపోవడంతో బాధితుడు పలుమార్లు వారిని సంప్రదించినా ఫలితం లేకపోయింది. విసిగిపోయిన అతను కొద్ది రోజుల క్రితం పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు దర్యాప్తు ప్రారంభించి బుధవారం నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

అవయవదానంతో

నలుగురి జీవితాల్లో వెలుగులు

నిమ్స్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి అవయవదానంతో నలుగురి ప్రాణాలు నిలబడ్డాయి. వివరాలిలా ఉన్నాయి.. నల్గొండ జిల్లా కాటేపల్లి చాడ ఆత్మకూర్‌కు చెందిన పల్లపు ప్రశాంత్ (27) ఈనెల 5న ద్విచక్రవాహనంపై భువనగిరికి వెళ్తున్నాడు. వాహనం జారి కింద పడటంతో పాటు ఈడ్చుకుంటూ వెళ్లి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ప్రశాంత్ తీవ్రగాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు సమాచారం అందించగా హుటాహుటిన స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న ప్రశాంత్ బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. అవయవదానంపై జీవన్‌దాన్ వైద్యులు అతని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. కిడ్నీలు, లివర్, హార్ట్‌ను సేకరించి వాటితో నలుగురి జీవితాల్లో కొత్త వెలుగులు నింపారు.



పల్లపు ప్రశాంత్

తాగునీటిని సక్రమంగా సరఫరా చేయండి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తాగునీటిని సక్రమంగా సరఫరా చేయాలని జలమండలి అధికారులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశించారు. డివిజన్‌లోని జీడిమెట్ల గ్రామానికి తాగునీరు సరిగా రావడం లేదని, మురుగునీటి వ్యవస్థను బాగు చేయించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. బుధవారం జలమండలి అధికారులతో కలిసి ఆయన జీడిమెట్లలో పర్యటించారు. జీడిమెట్ల చుట్టుపక్కల కొత్తగా నిర్మిస్తున్న అపార్టుమెంట్లకు తాగునీటి కనెక్షన్ ఇవ్వడంతోనే నీటి సమస్య తీవ్రమైందని, గ్రామంలో ఉన్న పురాతన డ్రైనేజీ పైప్‌లైన్ కారణంగా ప్రతిరోజూ మురుగు లీకై వీధుల్లో పారుతోందని స్థానికులు వివరించారు. పేదలు నివసిస్తున్న ప్రాంతాలకు సక్రమంగా తాగునీటిని విడుదల చేయాలని జలమండలి జీఎం మాధవికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశించారు. కార్యక్రమంలో నగేష్, సిద్ది రాములు, సుధాకర్, నగేష్‌రెడ్డి, సమ్మయ్య పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 25, వంకాయ 23, బెండకాయ 55, పచ్చిమిర్చి 40, బజ్జీ మిర్చి 45, కాకరకాయ 35, బీరకాయ 40, క్యాబేజీ 19, బీన్స్ 50, క్యారెట్ 40, గోబీపువ్వు 30, దొండకాయ 35, చిక్కుడు కాయ 35, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 25, క్యాప్సికం 45, ఆలుగడ్డ 25, కీర 14, దోసకాయ 20, సొరకాయ 20, పొట్లకాయ 20, కంద 30, ఉల్లి పొరక 35, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 12-16, మునగ కాయలు 10-15, పచ్చిబఠాణి 60, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 200, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 100, పర్వల్ రూ.65, పల్లీకాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు గురువారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

58 డివిజన్‌లుగా..

శివారు విలీన మునిసిపాలిటీలు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కొత్తగా గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పరిధిలో నూతన డివిజన్ల విభజన ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ డివిజన్ల పునర్విభజన నోటిఫికేషన్‌ను జారీ చేశారు. మొత్తం 20 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్‌ల పరిధిలోని ప్రాంతాలను 58 మునిసిపల్ డివిజన్‌లుగా నిర్ణయిస్తూ నోటిఫికేషన్ జారీచేశారు. ఆయా డివిజన్లకు సరిహద్దులను నిర్ణయించి పునర్విభజన ప్రక్రియను జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టారు. దీనిపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించనున్నారు.

కార్పొరేషన్లు ..7	డివిజన్లు.. 19	గతంలో వార్డులు 229
1 బండ్లగూడ జాగీర్	కిస్మత్‌పూర్, బండ్లగూడ జాగీర్, హైదర్‌షా కోట్	22
2 బడంగ్‌పేట్	నాదర్‌గుల్, బడంగ్‌పేట, బాలాపూర్	46
3 పీర్జాదిగూడ	మేడిపల్లి, పీర్జాదిగూడ	26
4 బోడుప్పల్	బోడుప్పల్, చెంగిచర్ల	28
5 జవహర్‌నగర్	జవహర్‌నగర్, చంద్రపురి కాలనీ	28
6 నిజాంపేట	ప్రగతినగర్, బండారి లేఅవుట్, బాచుపల్లి, నిజాంపేట	33
7 మీర్‌పేట	మీర్‌పేట, జిల్లెలగూడ, ప్రశాంతి హిల్స్	46
మునిసిపాలిటీలు(20),	మొత్తం డివిజన్లు(39)	
1 జల్‌పల్లి	జల్‌పల్లి, షాహీన్‌నగర్, పహాడీషరీఫ్	28
2 శంషాబాద్	శంషాబాద్, కొత్వాల్‌గూడ	25
3 తుక్కుగూడ	తుక్కుగూడ, ఇమామ్‌గూడ	15
4 ఆదిభట్ల	ఆదిభట్ల, కొంగర కలాన్	15
5 తుర్కయాంజాల్	తొర్రూరు, తుర్కయాంజాల్	24
6 పెద్ద అంబర్‌పేట	పెద్ద అంబర్‌పేట, కుంట్లూరు	24
7 దమ్మాయిగూడ	దమ్మాయిగూడ, కీసర	18
8 నాగారం	నాగారం, చక్రిపురం	20
9 తూంకుంట	తూంకుంట	14
10 మేడ్చల్	మేడ్చల్, కిష్టాపూర్	23
11 ఘట్‌కేసర్	ఘట్‌కేసర్, ఏదులాబాద్	18
12 గుండ్లపోచంపల్లి	గుండ్లపోచంపల్లి	15
13 దుండిగల్	దుండిగల్, బౌరంపేట, బహదూర్‌పల్లి	27
14 కొంపల్లి	కొంపల్లి, దూలపల్లి	18
15 అమీన్‌పూర్	అమీన్‌పూర్, సుల్తాన్‌పూర్	24
16 తెల్లాపూర్	తెల్లాపూర్, ముత్తంగి	09
17 ఐడీఏ బొల్లారం	బొల్లారం	12
18 నార్సింగి	నార్సింగి, కోకాపేట, గండిపేట	18
19 మణికొండ	మణికొండ, నెక్నంపూర్	20
20 పోచారం	పోచారం	18

పర్వతారోహణలో హర్షవర్ధన్ ప్రతిభ

హైదర్‌నగర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వివేకానంద డిగ్రీ కళాశాలకు చెందిన హర్షవర్ధన్ నవంబరు 2 నుంచి డిసెంబరు 5వరకు నిర్వహించిన బీఎంసీను విజయవంతంగా పూర్తి చేశాడు. ఈ శిక్షణ శిబిరం సిక్కింలోని ఇండియన్ హిమాలయన్ సెంటర్ ఫర్ అడ్వెంచర్, సీఓ టూరిజంలో నిర్వహించారు. కోర్సులో భాగంగా హర్ష వర్ధన్ పర్వతారోహణలో అవసరమైన మెళకువలను నేర్చుకున్నాడు. ట్రెక్కింగ్, జుమరింగ్, రాపెల్లింగ్, డిసెండింగ్, స్నో వాక్, ఐస్‌ఆక్స్ వినియోగం, ఐస్‌వాల్ వాక్, రోప్ ఫిక్సింగ్ వంటి పద్ధతులపై ప్రత్యేక శిక్షణ పొందాడు. శిక్షణ సమయంలోనే 5200 మీటర్ల ఎత్తును విజయవంతంగా అధిరోహించాడు.



ఎవరెస్ట్ శిఖరంపై హర్షవర్ధన్

మహిళా ఉద్యోగిని వేధిస్తున్న ప్రొఫెసర్‌కు రిమాండ్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మహిళా ఉద్యోగిని లైంగికంగా వేధిస్తున్న ఓ ప్రొఫెసర్‌ను కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేశారు. జేఎన్‌టీయూలో పనిచేస్తున్న ప్రొఫెసర్ మహిళా ఉద్యోగిని లైంగికంగా వేధిస్తున్నాడు. అతడి వేధింపులు అధికం కావడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు ప్రారంభించి వేధింపులు నిజమని తేలడంతో మంగళవారం రాత్రి ప్రొఫెసర్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.



అధికారులతో కలిసి వైకుంఠధామాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

వైకుంఠధామాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

- వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశం

నిజాంపేట్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట సర్కిల్ పరిధిలోని ప్రగతినగర్ వైకుంఠధామంను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొందరు వ్యక్తులు అభివృద్ధి కమిటీ పేరుతో వైకుంఠధామంలో పనులు జరగకుండా చేస్తున్నారని, చికెన్ వేస్ట్ డంపింగ్ యార్డుగా మారుస్తున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైకుంఠధామాన్ని అభివృద్ధి చేసి నీటి సరఫరా, స్నానపు గదులు, బోరుమోటార్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధికి అడ్డుపడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ సాబేర్ అలీ, నాయకులు రంగరాయప్రసాద్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో..

దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ తాండ-2లో సుమారు రెండు కోట్ల రూపాయల నిధులతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి బస్తీ, కాలనీలో మౌలిక వసతులు కల్పించి కుత్బుల్లాపూర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ధ్యేయమన్నారు. అంతకుముందు మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ కుమారుడు జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడి పూజలో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, శంకర్‌నాయక్, నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జక్కుల కృష్ణయాదవ్, నాయకులు మన్నె రాజు, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు పోస్టల్ సేవలు వినియోగించుకోవాలి

జీడిమెట్ల, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పోస్టాఫీసుల ద్వారా అందుతున్న సేవలను దివ్యాంగులు వినియోగించుకోవాలని పోస్టల్ డిపార్టుమెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ సంపత్‌రెడ్డి సూచించారు. బుధవారం ఉదయం సూరారంకాలనీ లూయిస్ బ్రెయిలీ భవన్‌లో దివ్యాంగులకు పోస్టల్ ద్వారా అందే సేవల గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, రామాంజనేయులు, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజయ్యగౌడ్, కార్యదర్శి నరేందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, సత్యం, సరిత, శిరీష, కాలనీవాసులు పాల్గొన్నారు.

డివిజన్ల విభజనపై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాట్లు

కేపీహెచ్‌బీకాలనీ/కూకట్‌పల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో డివిజన్ల పునర్విభజనపై ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజల నుంచి విజ్ఞప్తులను తీసుకుంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో డివిజన్ల పునర్విభజన చేస్తూ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ మంగళవారం గెజిట్ విడుదల చేసిన విషయం తెలిసిందే. డివిజన్ల పేర్లు, సరిహద్దులు, ఇతరత్రా అభ్యంతరాలు ఉంటే మూసాపేట్‌లోని జంట సర్కిళ్ల పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాల్లో ఫిర్యాదులను స్వీకరిస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్లు బండి గంగాధర్, ఇస్లావత్ సేవ తెలిపారు. జంట సర్కిళ్ల పరిధిలో పాతవి-11, కొత్తవి-9 కలిపి వార్డుల సంఖ్య 20కి చేరింది.

జంట సర్కిళ్లలో గెజిట్ ప్రదర్శన

జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో గ్రేటర్ కమిషనర్ విడుదల చేసిన గెజిట్‌ను బుధవారం ఆయా సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు ప్రదర్శించారు. కూకట్‌పల్లి సర్కిల్‌లో హైదర్‌నగర్ నుంచి భాగ్యనగర్ కాలనీ, ఆల్విన్‌కాలనీ నుంచి శంషీగూడ, వివేకానందనగర్ నుంచి కమలాప్రసన్ననగర్, కూకట్‌పల్లి నుంచి ప్రశాంత్‌నగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి నుంచి హస్మత్‌పేట్ ఏర్పడగా.. బాలానగర్ ఎప్పటిలాగే ఉంది. మూసాపేట్ సర్కిల్‌లో కేపీహెచ్‌బీ నుంచి వసంతనగర్, బాలాజీనగర్ నుంచి కైతలాపూర్, అల్లాపూర్ నుంచి గాయత్రీనగర్, మూసాపేట్ నుంచి మోతీనగర్ ఏర్పాటు కాగా.. ఫతేనగర్ ఎప్పటిలాగానే ఉంది. గతంలో బేగంపేట డివిజన్ పరిధిలో సగభాగం కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోకి వచ్చేది. తాజాగా ప్రకాశ్‌నగర్ కొత్త డివిజన్‌గా ఏర్పాటుచేశారు. 2016 నుంచి కార్పొరేటర్లుగా ఉన్న వారు ఇప్పుడు పాత పేరుతో ఉన్న డివిజన్ నుంచి పోటీ చేయాలా? కొత్త డివిజన్ నుంచి పోటీ చేయాలా అనేది తేల్చుకోలేకపోతున్నారు. కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క కార్పొరేటర్ కూడా లేరు. ఆ పార్టీ బరువు బాధ్యతలు నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్‌పై ఉన్నాయి. ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గెలుపు గుర్రాలను ఎంపిక చేస్తే తప్ప వ్యక్తిగతంగా తాను గెలుస్తాను అనే వారు ప్రస్తుతానికి కన్పించడం లేదన్నది వాస్తవం. గ్రూపు రాజకీయాలకు తావులేకుండా, కుల, మత, ప్రాంత బేధాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిసింది. క్యాడర్‌ను గ్రేటర్ ఎన్నికలకు సమాయత్తం చేయడానికి బండి రమేష్ కసరత్తు చేస్తున్నట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. బీఆర్ఎస్ సిట్టింగ్ కార్పొరేటర్లకు టికెట్ పక్కా. వారు ఏ డివిజన్ వదిలేస్తే అక్కడి నుంచి ద్వితీయ శ్రేణి నాయకులు పోటీకి సై అంటున్నారు. ఇన్నాళ్లూ కార్పొరేటర్ వెంట తిరిగే వారు తాజాగా ఏర్పడిన కొత్త డివిజన్లకు కార్పొరేటర్‌గా అవకాశం ఇవ్వాలని అడుగుతున్నట్లు సమాచారం. రిజర్వేషన్ల ఖరారు తర్వాత స్పష్టత వస్తుందని, ఆ తర్వాత టికెట్ ప్రయత్నాలు చేస్తే బాగుంటుందని మరికొందరు భావిస్తున్నారు. మనసులో మాటను బయటకు చెప్పకున్నా ఆశావాహులు ఒక్కో డివిజన్ నుంచి అన్ని పార్టీల నుంచి అరడజను మందికి తగ్గకుండా ఉన్నట్లు తెలుస్తోంది.



గెజిట్‌ను ప్రదర్శిస్తున్న మూసాపేట్ సర్కిల్ డీసీ ఇస్లావత్ సేవ



కూకట్‌పల్లి సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల స్వీకరణ కేంద్రం

తొలిరోజు ఫిర్యాదులు నిల్

జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం పరిధిలో పాత ఐదు సర్కిల్స్‌తో పాటు కొత్తగా చేరిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, కొంపల్లి, దుండిగల్, బొల్లారం మున్సిపాలిటీలు ఉన్నాయి. జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్స్ కార్యాలయాల్లో బుధవారం ఒక్క ఫిర్యాదు కూడా అందలేదని సంబంధిత అధికారులు తెలిపారు. సరిహద్దులు అర్థం కాకపోవడం, మ్యాప్స్ విడుదల చేసి గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు, బస్తీల పేర్లు ఇస్తే అభ్యంతరాలు తెలపడానికి అవకాశం ఉంటుందనే చర్చ జరుగుతోంది.

రాజకీయ నాయకుల ఆశలు

కొత్తగా ఏర్పడిన ప్రశాంత్‌నగర్, హస్మత్‌పేట, కైత్లాపూర్, వసంతనగర్, మోతీనగర్, గాయత్రినగర్, ప్రకాశ్‌నగర్ డివిజన్‌లపై పార్టీల నాయకులు ఇప్పటి నుంచే లెక్కలు వేసుకుంటున్నారు. హద్దుల గురించి ఆరా తీస్తున్నారు. కార్పొరేటర్ రేసులో ఉన్న వారు ఆశలు పెట్టుకుంటున్నారు. దానికి తగ్గట్టుగా డివిజన్‌లు పెరగడంతో పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు ఇప్పటినుంచే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. రిజర్వేషన్లు ఖరారు అయిన తర్వాతే ఎన్నికల వేడి ఊపందుకునే అవకాశం ఉంటుందని మరికొందరు నేతలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

కొత్త డివిజన్లపై భిన్నాభిప్రాయాలు

- ఓటు బ్యాంకు కోసమే ఏర్పాటని కొందరి ఆరోపణలు
- పెంపు మంచిదేనంటున్న ద్వితీయ శ్రేణి నాయకులు
- పోటీకి అవకాశం వస్తుందని ఆనందం



కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో కొత్తగా ఏర్పడిన పద్మానగర్ చౌరస్తా

దుండిగల్/పేట్‌బషీరాబాద్/కుత్బుల్లాపూర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొత్త డివిజన్ల ఏర్పాటుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఓటు బ్యాంకు కోసమే కొత్త డివిజన్లు ఏర్పాటు చేశారని కొందరు ఆరోపిస్తుండగా,

కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లు, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలున్నాయి. గ్రేటర్ పరిధిలో 300 డివిజన్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం మంగళవారం జీవో విడుదల చేసింది. దీంతో కుత్బుల్లాపూర్‌లో ఇప్పటి వరకూ ఉన్న 8 డివిజన్లకు కొత్తగా మరో 7 డివిజన్లు పెరిగాయి. దీంతో డివిజన్ల సంఖ్య 15కు చేరింది.

●నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో 33 వార్డులుండగా, కేవలం 4 డివిజన్లకే పరిమితం చేశారు.

●దుండిగల్ మున్సిపల్‌లో 28 వార్డులుండగా కేవలం 3 డివిజన్లు, కొంపల్లిలో 18 వార్డులుండగా.. 2 డివిజన్లు మాత్రమే చేశారు. డివిజన్లను విభజించిన ప్రభుత్వం ఈ కొత్త సర్కిళ్లను కూకట్‌పల్లి జోనల్ కార్యా లయంలో కలుపుతూ నిర్ణయం తీసుకోవడంపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

● గతంలో అల్వాల్, కూకట్‌పల్లి, మూసాపేట, కుత్బుల్లాపూర్, గాజులరామారం (5) సర్కిళ్లు, 22 డివిజన్లు కలిపి కూకట్‌పల్లి జోన్ కార్యాలయంగా కొనసాగింది. అయితే, ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 24 డివిజన్లు ఏర్పడగా, ఇక్కడ జోనల్ కమిషనర్ కార్యాలయం కావాలనే డిమాండ్ ప్రజలు, ప్రజాప్రతినిధుల్లో ఎక్కువగా ఉంది. అవసరమైతే సమీపంలోని గుండ్లపోచంపల్లి, తూంకుంట, మేడ్చల్ ప్రాంతాలను కలిపి కుత్బుల్లాపూర్‌లో జోనల్ కమిషనర్ కార్యాలయం చేసినా పర్వాలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

● గతంలో 50 వేల నుంచి 60 వేలకు పైగా ఓటర్లకు ఒక డివిజన్ ఉండగా, ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 7 లక్షల 45 వేల పై చిలుకు ఓటర్లకు 24 డివిజన్లు చేశారు. ఒక్కో డివిజన్‌లో 31 వేలకు పైగా ఓటర్లకు ఒక డివిజన్‌గా చేసినట్లు అధికారులు నిర్ధారణకు వచ్చారు.

●గతంలో జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో ఉన్న భూదేవి హిల్స్ ప్రస్తుతం జగద్గిరిగుట్ట, మహదేవపురంతో పాటు ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కొంత భాగం ఉందని, ఒక డివిజన్‌లో మా కాలనీని కలిపితే బాగుండునని స్థానికులంటున్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌ను రెండు డివిజన్‌గా చేయడం సరైన నిర్ణయమే కానీ, రంగారెడ్డినగర్ కాలనీకి ఆనుకుని ఉన్న గిరినగర్‌ను డివిజన్ చేయడాన్ని పలువురు వ్యతిరేకిస్తున్నారు.

● గాజులరామారం డివిజన్‌లోని మహదేవపురం, రోడామిస్త్రీనగర్‌ను మూడు డివిజన్లుగా చేశారు. అయితే రోడామిస్త్రీనగర్ కాకుండా సమీపంలోని మరో కాలనీ పేరు పెడితే బాగుండని, కేవలం ఒక సామాజిక వర్గం ఓట్ల కోసమే ఈ పేరును స్థానిక అధికార పార్టీ నేతల ఒత్తిడితో ఈ డివిజన్‌ను పెట్టినట్లు స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

● ఇకపోతే డివిజన్లు పెరగడం మంచిదేనని, ద్వితీయ శ్రేణి నేతలకు ప్రజాప్రతినిధిగా పోటీ చేసేందుకు అవకాశం వచ్చిందంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్కరు కూడా గెలువకపోవడంతో కొత్తగా ఏర్పడిన డివిజన్లలో వారి ఓటు బ్యాంకు ఉన్న ప్రాంతాలను కలుపుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

ఓటు బ్యాంకు కోసమే డివిజన్ల ఏర్పాటు



గ్రేటర్ హైదరాబాద్ విస్తరణలో కాలనీలు, బస్తీలను కలిపి ఓటు బ్యాంకు కోసం ఏకపక్షంగా డివిజన్లు ఏర్పాటు చేశారు. గ్రేటర్‌లో కాంగ్రెస్ పార్టీకి మనుగడ లేదని గ్రహించి ముస్లిం ఓట్లతో పాటు బలహీన వర్గాల కాలనీలను కలిపి డివిజన్లను చేశారు. సరిహద్దులు కూడా సక్రమంగా లేవు. ఇలాంటి ప్రక్రియ చేస్తున్న సమయంలో అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధుల సలహాలు కూడా తీసుకొని ఉంటే బాగుండు.

- కేఎం గౌరీష్, కుత్బుల్లాపూర్ మాజీ కార్పొరేటర్

జోనల్ కార్యాలయం ఏర్పాటు చేయాలి



పెరిగిన డివిజన్లతో కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయాన్ని కొన్ని ప్రాంతాలను కలుపుకుని జోనల్ కార్యాలయంగా ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బాగుంది. ఇలా చేయడం వల్ల అధికారులకు, ప్రజాప్రతినిధులకు పరిపాలను సులువుగా ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉండడంతో మేడ్చల్ , తూంకుంట మున్సిపాలిటీలను కూడా కలిపితే బాగుంటుంది.

-జెమ్మి దేవేందర్, మాజీ సర్పంచ్ కొంపల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని డివిజన్ల పేర్లు

నిజాంపేట(273), బాచుపల్లి(274), బండారి లేఅవుట్(275), ప్రగతినగర్(276), గాజులరామారం సర్కిల్ పరిధిలో మహదేవపురం(277), గాజులరామారం(278), రోడామిస్త్రీనగర్(279), జగద్గిరిగుట్ట(280), కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో రంగారెడ్డినగర్(281), చింతల్(282), గిరినగర్(283), కుత్బుల్లాపూర్(284), పద్మానగర్(285), సుచిత్ర(286), జీడిమెట్ల(287), కొంపల్లి మున్సిపల్‌లో కొంపల్లి(288), దూలపల్లి(289), రామిరెడ్డినగర్(290), షాపూర్‌నగర్(291), సుభాష్‌నగర్(292), సూరారం(293), దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బహదూర్‌పల్లి(294), బౌరంపేట(295), దుండిగల్(296).



నోటీసు బోర్డులో తెలంగాణ రాజపత్రాన్ని పెడుతున్న దుండిగల్ కమిషనర్

వార్డుల డీలిమిటేషన్‌పై అభ్యంతరాలు తెలపండి: కమిషనర్

దుండిగల్, డిసెంబరు 10 (ఆంధ్ర జ్యోతి) : దుండిగల్ సర్కిల్ వార్డుల డీలిమిటేషన్‌కు సంబంధించిన డ్రాఫ్ట్ నోట్‌ను దుండిగల్ సర్కిల్ కార్యాలయ నోటీసు బోర్డులో పెట్టగా, బుధవారం డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ పెట్టారు. ఈ వార్డులపై అభ్యంతరాలు ఏమైనా ఉన్నా, ఎవరైనా సూచనలు చేయాలకున్నా సర్కిల్ రిసెప్షన్ సెంటర్‌లో ఇవ్వాలని కోరారు. ఈ అ భ్యంతారాలను ఏడు రోజుల వ్యవధిలోపు సమర్పించాలని సూచించారు.



జలమండలి జీఎంకు సమస్యను వివరిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

తాగునీటిని సక్రమంగా సరఫరా చేయండి: ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తాగునీటిని సక్రమంగా సరఫరా చేయాలని జలమండలి అధికారులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశించారు. డివిజన్‌లోని జీడిమెట్ల గ్రామానికి తాగునీరు సరిగా రావడం లేదని, మురుగునీటి వ్యవస్థను బాగు చేయించాలని గ్రామస్థులు ఎమ్మెల్యేను కోరారు. బుధవారం జలమండలి అధికారులతో కలిసి ఆయన జీడిమెట్లలో పర్యటించారు. జీడిమెట్ల చుట్టుపక్కల కొత్తగా నిర్మిస్తున్న అపార్టుమెంట్లకు తాగునీటి కనెక్షన్ ఇవ్వడంతోనే నీటి సమస్య తీవ్రమైందని, గ్రామంలో ఉన్న పురాతన డ్రైనేజీ పైప్ లైన్ కారణంగా ప్రతిరోజూ మురుగు లీకై వీధుల్లో పారుతోందని స్థానికులు వివరించారు. పేదలు నివసిస్తున్న ప్రాంతాలకు సక్రమంగా తాగునీటిని విడుదల చేయాలని జలమండలి జీఎం మాధవికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశించారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కె. నగేష్, సిద్ధి రాములు, సుధాకర్, నగేష్‌రెడ్డి, సమ్మయ్య, గణేష్, విజయ్, హరీష్ ఉన్నారు.

విద్యార్థులకు అభినందనలు

కరాటే విభాగంలో ఇటీవల మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ స్కూల్ చాంపియన్ షిప్‌లో అశోకా మెమోరియల్ విద్యార్థులు ప్రతిభ సాధించారు. ఆరు బంగారు, ఐదు వెండి, నాలుగు కాంస్య పతకాలు సాధించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎన్‌క్లేవ్‌లోని ఆయన నివాసంలో విద్యార్థులు కలిశారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారుడు ఎ. నాగరాజు పాల్గొన్నారు.

వైకుంఠధామంలో వసతులు కల్పించండి

నిజాంపేట, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట సర్కిల్ పరిధిలోని ప్రగతినగర్‌లోని వైకుంఠధామంను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొందరు వ్యక్తులు అభివృద్ధి కమిటీ పేరుతో వైకుంఠధామంలో పనులు జరగకుండా చేస్తున్నారని, చికెన్ వేస్ట్ డంపింగ్ యార్డుగా మారుస్తున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైకుంఠధామాన్ని అభివృద్ధి చేసి నీటి సరఫరా, స్నానపు గదులు, బోరుమోటార్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధికి అడ్డుపడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ సాబేర్ అలీ, నాయకులు రంగరాయప్రసాద్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్ తండా-2లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ తండా-2లో సుమారు రెండు కోట్ల రూపాయల నిధులతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి బస్తీ, కాలనీలో మౌలిక వసతులు కల్పించి కుత్బుల్లాపూర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ధ్యేయమన్నారు. అంతకుముందు మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ కుమారుడు జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడి పూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, శంకర్‌నాయక్, నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జక్కుల కృష్ణయాదవ్, నాయకులు మన్నె రాజు, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై బురద చల్లడం తగదు

హైదర్‌నగర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై బురద చల్లడం కవితకు తగదని బీఆర్ఎస్ నాయకుడు నాయినేని అభిలాష్‌రావు అన్నారు. కృష్ణారావు కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, 24 గంటలు ప్రజలకు అందుబాటులోఉంటారని అన్నారు. ఎమ్మెల్యే అవినీతి పరుడని కవిత అన్న మాటలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



అవార్డు అందుకుంటున్న విద్యా సంస్థల చైర్మన్ సుందర్ రాజు

సెయింట్ ఆంథోని విద్యా సంస్థలకు అవార్డులు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని బిషప్ హౌస్‌లో ఇటీవల నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సెయింట్ ఆంథోని విద్యా సంస్థలు తమ సత్తా చాటాయి. హైదరాబాద్ ఆర్చిడియోసెస్ పరిధిలో జరిగిన అత్యుత్తమ పని తీరును కనబరిచినందుకు సుచిత్ర లోని సెయింట్ ఆంథోని హైస్కూల్, కొంపల్లిలోని సెయింట్ ఆంథోని జూనియర్ కళాశాలకు ప్రతిష్ఠాత్మక అవార్డులు దక్కాయి. ఈ అవార్డులను హైదరాబాద్ ఆర్చిడియోసెస్, కార్డినల్ అయిన మోస్టు రెవరెండ్ డాక్టర్ పూల ఆంథోని చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నట్లు జూనియర్ కళాశాలల సంస్థల చైర్మన్ ఎన్ సుందర్ రాజు, హైస్కూల్ అకాడమీ డైరెక్టర్ ఎన్ రజనీ సరిత తెలిపారు.

రేపు జాబ్‌మేళా

నిజాంపేట, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట సర్కిల్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ సొసైటీలో ఈ నెల 12న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పనాధికారిని రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో కేరాఫ్ సంస్థ పదో తరగతి, ఇంటర్, డిగ్రీ పాసైన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి, 200 మందిని ఎంపిక చేసి ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకుంటుందన్నారు. రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు నెలకు జీతం ఉంటుందన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని, అర్హత సర్టిఫికెట్లు తీసుకొని రావాలని అభ్యర్థులకు ఉపాధి కల్పనాధికారి సూచించారు.



కొత్తగా వేసిన సీసీ రోడ్డు

రోడ్డు పనులు పూర్తి

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుత్బుల్లాపూర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాపునగర్ శివాలయం రోడ్డు శిథిలం కావడంతో కొత్త రోడ్డు నిర్మాణం కోసం అధికారులు తవ్వి వదిలేశారు. తవ్వి వదిలేసిన రోడ్డుతో స్థానికుల ఇబ్బందులు అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో నెల రోజుల క్రితం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం సీసీ రోడ్డు పనులు పూర్తి చేశారు. నెలల తరబడి రోడ్డు వేయకపోవడంతో ఇబ్బందులు పడ్డామని, సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఆంధ్రజ్యోతికి స్థానికులు కృతజ్ఞతలు చెప్పారు.

హెచ్‌ఎంటీ మెషిన్ టూల్స్ పునరుద్ధరణకు కేంద్ర మంత్రి హామీ

- మెషిన్ టూల్స్ అధ్యక్షుడు కూన శ్రీశైలంగౌడ్



కేంద్రమంత్రి కుమారస్వామికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

జీడిమెట్ల, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): దేశంలోని హెచ్‌ఎంటీ మెషిన్ టూల్స్‌ను మూడు నెలల్లో పునరుద్ధరిస్తామని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి హామీ ఇచ్చారని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హైదరాబాద్ హెచ్‌ఎంటీ మెషిన్ టూల్స్ అధ్యక్షుడు కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి కుమారస్వామిని ఆయన కార్యాలయంలో లోక్‌సభ సభ్యులు మల్లు రవి, ఈటల రాజేందర్, హిబిఈడెన్, రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిస్టాస్, కూన శ్రీశైలంగౌడ్‌లు కలిసి వినతి పత్రం అందజేశారు. హెచ్ ఎంటీ మెషిన్ టూల్స్ పునరుద్ధరణ, ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సెక్రటరీ కమ్రాన్ రిజ్వి, జాయింట్ సెక్రెటరీ ప్రేమ్‌చంద్‌మౌర్య, డైరెక్టర్ నరేష్‌కుమార్, హైదరాబాద్ హెచ్‌ఎంటీ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.శ్రీశైలం, శ్రీనివాస్‌నాయక్, శ్రీహరి పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

జీడిమెట్ల, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకోగలరని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. బుధవారం జగద్గిరిగుట్ట ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆన్‌ఇన్‌వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమామహేష్ మాట్లాడుతూ.. విద్య ఏ ఒక్కరి సొత్తు కాదని, వాస్తవానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులే ప్రస్తుతం ఉన్నతమైన స్థాయిలో ఉన్నారన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో హరినాథ్, తొండ వెంకట్, బాబు, వంశీ, ప్రధానోపాధ్యాయులు సుభాష్‌చంద్రబోస్, సుధాకర్, రత్నం పాల్గొన్నారు.



పుస్తకాలు పంపిణీ చేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్



ఉపకమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న భాస్కర్‌రెడ్డి తదితరులు

డివిజన్ పేరు మార్చాలని వినతి

జీడిమెట్ల, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనలో భాగంగా ఏర్పాటు చేసిన సుభాష్‌నగర్ డివిజన్ పేరును సాయిబాబానగర్‌గా మార్చాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు భాస్కర్‌రెడ్డి కుత్బుల్లాపూర్ ఉపకమిషనర్ నర్సింహకు వినతిపత్రం అందజేశారు. సుభాష్‌నగర్ పరిధిలోని బస్తీలు, కాలనీలు మొత్తం రామిరెడ్డినగర్‌లో ఉన్నాయని.. అపురూపకాలనీ, సాయిబాబానగర్, సూరారంకాలనీ, రాజీవ్‌గృహకల్ప ప్రాంతాలు తమ పరిధిలో ఉన్నందున సాయిబాబానగర్ పేరును ఖరారు చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్యామ్, పాషా, అంజిరెడ్డి, సంతోష్, సాయికుమార్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, దివ్యాంగులు

దివ్యాంగులు పోస్టల్ సేవలను వినియోగించుకోవాలి

జీడిమెట్ల, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పోస్టాఫీసుల ద్వారా అందుతున్న సేవలను దివ్యాంగులు వినియోగించుకోవాలని పోస్టల్ డిపార్టుమెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ సంపత్‌రెడ్డి సూచించారు. బుధవారం ఉదయం సూరారంకాలనీ లూయిస్ బ్రెయిలీ భవన్‌లో దివ్యాంగులకు పోస్టల్ ద్వారా అందే సేవల గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, రామాంజనేయులు, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజయ్య గౌడ్, కార్యదర్శి నరేందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, సత్యం, సరిత, శిరీష, కాలనీవాసులు పాల్గొన్నారు.

నిజాంపేట సర్కిల్ ఆఫీసులో అక్రమాలపై విజిలెన్స్ వాకబు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



నిజాంపేట, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని జీహెచ్ఎంసీ విజిలెన్స్ అధికారులు మంగళ, బుధవారాల్లో సందర్శించారు. గ్రేటర్‌లో విలీనమైన సందర్భంగా అక్కడ ప్రాపర్టీ అసెస్‌మెంట్, సివిల్ వర్క్స్, బిల్లుల చెల్లింపులపై ఆరా తీసినట్లు తెలిసింది. "రాత్రి వేళ గుట్టుగా ఫైళ్లను చక్కబెడుతున్న అధికారులు" అనే శీర్షికన ఈనెల 3న ఆంధ్రజ్యోతి ఒక కథనాన్ని ప్రచురించింది. బిల్లులను చక్కబెట్టేందుకు కాంట్రాక్టర్లతో, స్థానికులతో కొందరు చర్చలు జరుపుతున్నారని ఆ కథనంలో ఆంధ్రజ్యోతి పేర్కొంది. ఈ కథనానికి స్పందించిన అధికారులు సంబంధిత పత్రాలను సేకరించే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. కార్యాలయానికి వచ్చిన విజిలెన్స్ అధికారులు వాటికి సంబంధించిన వివరాలను ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై రెవెన్యూ, మున్సిపల్ కమిషనర్, ఏఎంసీ, మేనేజర్, ఇతర అధికారులను వివరణ అడిగితే "అందరూ మాకు తెలియదని చెప్పి దాటవేస్తున్నారు తప్ప సమాధానం మాత్రం ఇవ్వడం లేదు. ఒక ఏఎంసీని ఫోన్‌లో సంప్రదించగా వాస్తవమే, నోటీసులు ఇచ్చారు. కానీ, అందులో ఏముందో నేను చూడలేదు, రెవెన్యూ విభాగానికి పంపించామని తెలిపారు. అధికారులు వివరాలు ఇచ్చేందుకు వెనుకంజ వేస్తున్నారంటే.. అక్కడ వారు అవకతవకలకు పాల్పడి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

58 డివిజన్లుగా..

శివారు విలీన మునిసిపాలిటీలు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కొత్తగా గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పరిధిలో నూతన డివిజన్ల విభజన ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ డివిజన్ల పునర్విభజన నోటిఫికేషన్‌ను జారీ చేశారు. మొత్తం 20 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్‌ల పరిధిలో ప్రాంతాలను 58 మునిసిపల్ డివిజన్‌లుగా నిర్ణయిస్తూ నోటిఫికేషన్ జారీచేశారు. ఆయా డివిజన్లకు సరిహద్దులను నిర్ణయించి పునర్విభజన ప్రక్రియను జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టారు. దీనిపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించనున్నారు.

కార్పొరేషన్‌లు..7	డివిజన్లు.. 19	గతంలో వార్డులు 229
1 బండ్లగూడ జాగీర్	కిస్మత్‌పూర్, బండ్లగూడ జాగీర్, హైదర్‌షా కోట్	22
2 బడంగ్‌పేట్	నాదర్‌గుల్, బడంగ్‌పేట, బాలాపూర్	46
3 ఫీర్జాదిగూడ	మేడిపల్లి, ఫీర్జాదిగూడ	26
4 బోడుప్పల్	బోడుప్పల్, చెంగిచర్ల	28
5 జవహర్‌నగర్	జవహర్‌నగర్, చంద్రపురి కాలనీ	28
6 నిజాంపేట	ప్రగతినగర్, బండారి లేఅవుట్, బాచుపల్లి, నిజాంపేట	33
7 మీర్‌పేట	మీర్‌పేట, జిల్లెలగూడ, ప్రశాంతి హిల్స్	46
మునిసిపాలిటీలు(20),	మొత్తం డివిజన్లు(39)	
1 జల్‌పల్లి	జల్‌పల్లి, షాహీన్‌నగర్, పహడీషరీఫ్	28
2 శంషాబాద్	శంషాబాద్, కొత్వాల్‌గూడ	25
3 తుక్కుగూడ	తుక్కుగూడ, ఇమామ్‌గూడ	15
4 ఆదిభట్ల	ఆదిభట్ల, కొంగర కలాన్	15
5 తుర్కయాంజాల్	తొర్రూరు, తుర్కయాంజాల్	24
6 పెద్ద అంబర్‌పేట	పెద్ద అంబర్‌పేట, కుంట్లూరు	24
7 దమ్మాయిగూడ	దమ్మాయిగూడ, కీసర	18
8 నాగారం	నాగారం, చక్రిపురం	20
9 తూంకుంట	తూంకుంట	14
10 మేడ్చల్	మేడ్చల్, కిష్టాపూర్	23
11 ఘట్‌కేసర్	ఘట్‌కేసర్, ఏదులాబాద్	18
12 గుండ్లపోచంపల్లి	గుండ్లపోచంపల్లి	15
13 దుండిగల్	దుండిగల్, భౌరంపేట, బహదూర్‌పల్లి	27
14 కొంపల్లి	కొంపల్లి, దూలపల్లి	18
15 అమీన్‌పూర్	అమీన్‌పూర్, సుల్తాన్‌పూర్	24
16 తెల్లాపూర్	తెల్లాపూర్, ముత్తంగి	09
17 ఐడీఏ బొల్లారం	బొల్లారం	12
18 నార్సింగ్	నార్సింగి, కోకాపేట, గండిపేట	18
19 మణికొండ	మణికొండ, నెక్నంపూర్	20
20 పోచారం	పోచారం	18



ఎమ్మెల్యే వివేకానంద్‌కు వినతిపత్రం ఇస్తున్న రవీందర్ ముదిరాజ్, డాక్టర్ హుస్సేన్, రాజు

మాంజా విక్రయదారులపై చర్యలు తీసుకోండి

దుండిగల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ నేపథ్యంలో గాలి పటాలకు చైనా మాంజాలను విక్రయిస్తున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకునే విధంగా ఆదేశించాలని కోరుతూ పర్యావరణ ప్రేమికులు కోల రవీందర్ ముదిరాజ్, డాక్టర్ హుస్సేన్, రాజు బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కొందరు గాలిపటాలకు నిషేధిత మాంజా (దారాన్ని)ను విక్రయిస్తున్నారని, దీని వల్ల ద్విచక్రవాహనదారులకు, పక్షులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు ఎమ్మెల్యేకు చెప్పారు. నిషేధిత మాంఝాను విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు